నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 17 జనవరి 2025 | పేజీలు 8

# ఒంగోలులో రాష్ట్రస్థాయి డిజే క్రికెట్ మెగా టోర్నమెంట్



## బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

**ఒంగోలు, మేజర్‌న్యూస్:** ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పుట్టిన రోజును పురష్కరించుకొని ఈనెల 20వ తేదీ నుండి 29 వరకు రాష్ట్ర స్థాయి మెగా క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మిగతా 2లో...

# తీరంలో విషాదం...

- పాకల సముద్ర స్నానానికి వెళ్లి నలుగురు మృతి, ఒకరు గల్లంతు
- మృతదేహం కోసం తీరంలో గాలింపు చర్యలు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి స్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి
- జిల్లా ఎస్పీ, రెవెన్యూ అధికారులతో ఘటన ప్రదేశాన్ని పరిశీలించిన మంత్రి డోల శ్రీబాలవీరాంజనేయస్వామి
- మృతుల కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శ, ప్రగాఢ సానుభూతి
- ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం
- కందుకూరు ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఇంటూరితో మృతదేహాలకు ఘన నివాళి
- మృతుల కుటుంబ సభ్యులకు ఓదార్పు

**శింగరాయకొండ, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి సంబరాల అనంతరం సముద్ర స్నానానికి వెళ్లి నలుగురు మృతి, ఒకరు గల్లంతు అయిన ఘటన పాకల బీచ్ వద్ద గురువారం చోటు చేసుకుంది. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక యువకుడు ఉన్నారు. పోలీసుల తెలిపిన మృతుల వివరాలు ప్రకారం ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం, తిమ్మపాలెం పంచాయితీ లోని శివన్నపాలెం గ్రామానికి మిగతా 3లో...







### రోడ్డు ప్రమాదాల నియంత్రణకు
# పటిష్ట చర్యలు తీసుకోవాలి

- రోడ్డు నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం

**ఒంగోలు, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో రహదారుల భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రహదారుల భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులలో సంయుక్త తనిఖీలు నిర్వహించి తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళిక మిగతా 3లో...

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

వివరాలు 8 లో



# 18న ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

## ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు, పర్యాటక చైర్మన్ నూకసాని బాలాజీ


**ఒంగోలు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి, పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని జనవరి 18న ప్రకాశం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో, మండలాల్లో, గ్రామాల్లో తెలుగు దేశంపార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, ప్రకాశం జిల్లా తెదేపా అధ్యక్షులు




డాక్టర్ నూకసాని బాలాజీ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. సమా జమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించి తెలుగు దేశంపార్టీని స్థాపించి బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలబడిన నాయ కుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి రోజున ఎన్టీఆర్ విగ్రహాల వద్ద ఘనంగా నివాళులు అర్పించి, జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో రక్తదాన శిబిరాలను, సేవాకార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహించి మిగతా 3లో...

# ఇండస్ట్రియల్ నోడ్స్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో ఏపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్ కలెక్టర్లకు ఆదేశం



**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** ఇండస్ట్రియల్ నోడ్స్ అభివృద్ధికి సంబంధిత జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఎపిఐఐసి ఎండి ఎం. అభిషిక్త్ కిషోర్, జిల్లా కలెక్టర్ల కు సూచించారు. గురువారం సాయంత్రం మంగళగిరి నుండి ఎపిఐఐసి ఎండి ఎం. అభిషిక్త్ కిషోర్, జిల్లా కలెక్టర్లతో వర్చువల్‌గా సమావేశమై ఇండస్ట్రియల్ నోడ్స్ అభివృద్ధికి సంబంధించిన భూ సేకరణ ప్రక్రియపై జిల్లాల మిగతా 3లో...



## నేడు దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దివ్యాంగుల సమస్యలను మీ మీ అర్జీల ద్వారా బాపట్ల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రావాలని కోరారు జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు. బాపట్ల పట్టణం మున్సిపల్ ఆఫీస్ సమీపాన జరిగిన సమావేశంలో గోగన ఆదిశేషు మాట్లాడుతూ బాపట్ల కలెక్టర్ వెంకట మురళి రాష్ట్రంలోనే ఏ జిల్లాలో కూడా తీసుకొని నిర్ణయం బాపట్ల జిల్లా దివ్యాంగుల సమస్యల కోసం ప్రత్యేకంగా గత డిసెంబర్ నెల నుంచి ప్రతి నెల మూడో శుక్రవారం నాడు నిర్వహిస్తున్నారు కావున బాపట్ల జిల్లా పరిధిలో ఉన్న నా ఒక్క దివ్యాంగుల అన్నదమ్ములకి అక్క చెల్లెలు కి పెద్దవారికి అందరూ కూడా మన ఒక సమస్యలను అర్జీ రూపంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి మన సమస్యలను పరిష్కరించుకునే మార్గంగా ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కంది వెంకటరెడ్డి, మౌలాలి, వీర్రాజు. గంటా నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని వెంపరాల, చక్రాయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం గురువారం నిర్వహిం చారు. కార్యక్రమం లో భాగం గా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ లో సాగు చేసిన వరి లో కాండం తొలుచు పురుగు ను గమనించడం జరిగిందని నివారణ కొరకు కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరాకు 5 కేజీలు లేదా క్లోరానింట్రిపోల్ ఎకరాకు 4 కేజీ లు చల్లుకొవాలని సూచించారు. చిరుపొట్ట దశలో పురుగు ఆశించినప్పుడు తెల్ల కంకులు వస్తాయని నష్టం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయ కులు శేషయ్య, సయింపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కో-ఆప్టెడ్ సభ్యుడు తొలగింపు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కో-ఆప్టెడ్ సభ్యులు మహమ్మద్ ఫిరోజ్(సలీం) ను ఆ పదవి నుంచి తొలగించడం జరిగిందని ఎమ్ పీ డీ ఓ ఎస్ వెంకట రమణ గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభ్యులు నిబంధనల ప్రకారం వరుసగా మూడు సర్వ సభ్య సమావేశాలకు హాజరు కాక పోవడంతో తొలగిస్తూ స్పీకింగ్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని చెప్పారు.

## సాయిబాబా మందిరం వద్ద అన్న ప్రసాదాలు పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ షిర్డీసాయి బాబా ఆలయం వద్ద గురువారం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామానికి చెం దిన చన్నగిరి శ్రీరామకృష్ణారావు,గొరిపర్తి చంద్రమోహన్ లు తమ సహకారాన్ని అందించారు.అలాగే తోటకూర వెంకట సాయిరామ్ స్వీట్స్ అందించారు.ఆలయ అధ్య క్షుడు తమ్మన రమేష్ బాబు ,కమిటీ సభ్యులు,మహిళలు కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు అందజేశారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ భూముల పరిరక్షణకు రీ సర్వే




రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రభుత్వ, ప్రైవేట్ భూముల పరిరక్షణకు ప్రభుత్వం రీ సర్వే ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఉప్పుడి గ్రామంలో గురువారం భూముల రి సర్వే పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి సర్వే ప్రారంభమవుతుందని రైతులు తమ భూములకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం ఉప్పుడి ఎంపిటీసీ అల్లంశెట్టి సతీష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రీ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు గ్రామంలో ప్రతి రైతుకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేశారని అన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంతోపాటు ప్రైవేటు వ్యక్తుల భూములపై ఉన్న వివాదాలను సత్వరం పరిష్కరించే దిశగా ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొంది ంచింది అన్నారు. ఉప్పుడి - రేపల్లె జిల్లా పరిషత్ రోడ్డు, శ్మశానవాటికలు, ఎండోమెంట్ చెరువు, కాల్వలు, డొంకలు, ప్రభుత్వ స్థలాలను రీ సర్వే చేస్తారని తెలిపారు. భూ యజమానులు వారి యొక్క భూమి డ్యాక్యుమెంట్స్ జిరాక్స్ కాపీలను శుక్రవారం నుంచి పంచాయతీ కార్యాలయంలో అందజేయాల ని ఎంపిటీసీ తెలిపారు. డాక్యుమెంట్ జిరాక్స్ కాపీలను ఇవ్వని వారి భూమిని సర్వే చేయకుండా హోల్డులో పెడతా రన్నారు. రీ సర్వేను ఉప్పుడి పంచాయతీ ప్రజలు ఉపయో గించుకోవాలని సతీష్ బాబు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్ర అండర్ 14 క్రికెట్ టీంలో బాపట్ల విద్యార్థి అబ్దుల్ సాద్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర అండర్ 14 క్రికెట్ టీంలో బాపట్ల విద్యార్థి అబ్దుల్ సాద్ ఉనైస్ కు అవకాశం దక్కింది. అండర్ 14 ఆంధ్ర క్రికెట్ టీంలో ఎంపికైన అబ్దుల్ సాద్ ఉనైస్ ను ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు. క్రీడా రంగాన మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిం చారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 స్టేట్ టీం లో బాపట్ల విద్యార్థి అబ్దుల్ సాధ్ ఉనైస్ కు అవకాశం దక్కటం అభినందనీయమని బాపట్ల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు రఘునాథ్ అన్నారు. గత నెలలో జరిగిన అండర్ 14 జిల్లాస్థాయి ఎంపికల్లో తొలిసారిగా పాల్గొని గుంటూరు జిల్లా టీం లో ఫాస్ట్ బౌలర్ గా ఎంపిక ఎంపికయ్యారు. కృష్ణ, చిత్తూరు, నెల్లూరు, విజయనగరం,శ్రీకాకుళం, అనం తపూర్, విశాఖపట్నం జిల్లాలతో జరి గిన పోటీల్లో తన ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. విద్యార్థి అబ్దుల్ సాద్. వివిధ జిల్లాల్లో జరిగిన క్రికెట్ క్రీడాకారుల ఎంపికలో విశేషమైన ప్రతి భ కనబరిచారు. ఆంధ్ర అండర్ 14 క్రికెట్ టీం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 60 మంది క్రీడాకారుల్లో ఈ బాపట్ల విద్యార్థి స్థానం దక్కించుకున్నాడు. చివరిగా విజయనగరంలో జరిగిన జోనల్ పోటీల్లో 17 మంది తో కూడిన ఆంధ్ర అండర్ 14 క్రికెట్ టీం ఎంపిక చేశారు. అందులో అబ్దుల్ సాద్ కూడా ఒకరు కావడం విశేషం. ఈ నెల 27వ తేదీ నుండి ఫిబ్రవరి 18వ తేదీ వరకు పాండిచ్చేరి లోజరిగే రాష్ట్రస్థాయి అండర్ 14 మ్యాచ్ లో అబ్దుల్ సాద్ పాల్గొనబోతున్నారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచిన అబ్దుల్ సాద్ ను ఉత్తమ క్రీడాకారుడుగా తీర్చిదిద్దటంలో కృషిచేసిన కోచ్ అమీర్ ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. బాపట్ల ఆర్ట్స్ కళాశాలలో జరిగిన అభినందన సభలో పలువురు క్రీడాకారులు మాట్లాడారు. ఎంతోమంది క్రీడాకారుల కేంద్రంగా ఉన్న బాపట్లలో క్రికెట్ రంగాన రాణించే ప్రతిభగల విద్యార్థుల కోసం వసతులు కల్పించాలని పలువురు క్రీడాకారులు అభిప్రాయపడ్డారు. పూర్తిస్థాయిలో క్రీడాకారులకు సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని పేర్కొన్నారు. నేపద్యంలో ప్రభుత్వం స్పందించి బాపట్ల ను క్రీడా హబ్ గా తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బాపట్ల క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రామ్మోహన్, స్టాన్లీ విమల్ కుమార్ ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడికి కేసులు ధనవంతులకు కాసులు : జెల్ది భాగ్య శ్రీధర్




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాటలు, గుండాటలు నియోజకవర్గ శాసనసభ్యులు అందరూ అంగరంగ వైభవంగా కనీ విని ఎరుగని రీతిలో 20 సంవత్సరాల క్రిందట ఉన్న విషపూరిత సాంప్రదాయాన్ని మళ్లీ వెలుగులోకి తీసుకువచ్చి దమ్ముంటే పట్టుకో రా షకావత్ పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్ అన్న రీతిలో దమ్ముంటే పట్టుకోరా పోలీసు పట్టుకుంటే వదిలేస్తా పార్టీసభ్యత్వం అన్నట్టుగా నిర్వహించారని ధ్వజమెత్తారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కె ఎం యు) జిల్లా అధ్యక్షుడు జెల్ది భాగ్య శ్రీధర్. బాపట్ల పట్టణం శృంగారపురం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ గౌరవ పోలీస్ శాఖ పత్రిక ప్రకటనలు జారీ చేసి సంక్రాంతి పండుగ కోడిపందాలు పేకాటలు గుండాటలు వంటి జూద క్రియలు నిర్వహించవద్దు అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసి డ్రోన్లు సాయంతో నిఘ ఏర్పాట్లు చేశామని చెప్పారు. పొగ మంచు కారణంగా డ్రోన్లు పనిచేయలేదేమో రాజకీయ నాయకులు ఏర్పాటు చేసిన బరులు పై చర్యలు తీసుకోలేదు. సంక్రాంతి పండుగ ధనవంతులే చేసుకున్నా రని పేదవాడు పండుగ సందర్భంగా కోడిపందాలు ఆడిన పేకాటలు ఆడిన వారందరినీ బైండోవర్ చేస్తూ నోటీసులు ఇచ్చి కేసులు నమోదు చేశారని అదే రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున ఆర్భాటాలతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వారి మీద ఎటువంటి కేసులు నమోదు చేయలేదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పోలీస్ శాఖ తీరు పేదవాడికి ఒక చట్టం రాజకీయ నాయకుడికి ఒక చట్టం అమలు చేస్తున్నారని అన్నారు.

## మండల టిడిపి అధ్యక్షుడు వెంగయ్యకు అభినందనలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్యకు అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం లా కళాశాల నందు పిహెచ్‌డి డాక్టరేట్ పొందినందున గురువారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో పలువురు అభిమానులు డాక్టర్ వెంగయ్యను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం అభినందనీయమని డాక్టర్ వెంగయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పునుగుపాటి రవికుమార్, ఏ.రామకృష్ణంరాజు, చావా సుబ్బయ్య, కె.వెంకటకొండయ్య, కోవిలంపాడు నాయకులు చందలూరి కాశయ్య బ్రదర్స్, అరివేముల నాయకులు చోడా తిరుపతిరెడ్డి, యం.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## హితేశ్ చెంచురాంని కలిసిన తిరుపతిరావు



మార్టూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి వేడుకలు సందర్భంగా దగ్గుబాటి హితేష్ చెంచురామ్ నలమాల తిరుపతి రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కుమారుడు దగ్గుపాటి హితేష్ చెంచురామ్ కారంచేడులో వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి పార్టీ నాయకులు నలమాల తిరుపతిరావు, చెరుకూరు సుబ్బారావు, గుంటూరు శంకర్రావు కలిశారు.

## పేకాడుతున్న ఏడుగురు అరెస్ట్



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట శివారులో పేకాడుతున్న సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 320 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు.

## సీతానాగులవరంలో 'పొలం పిలుస్తోంది'



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సీతానాగులవరం, గోరుగుంతలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది మండల వ్యవసాయాధికారి టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ కంది మరియు శనగ పంటల నందు యాజమాన్యం పద్ధతులు గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సహాయక సిబ్బంది పూర్ణ శంకర్, బాబు, గోవింద భాష, శివప్రియ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భూమి తనదేనంటూ ఆధారాలు చూపాలి



నగరం, మేజర్‌న్యూస్: రైతులకు చెందిన భూమి తనదే నంటూ ఉన్న ఆధారాలను ప్రతి రైతూ చూపాలని, వారి వద్ద గల పట్టాదారు పాసుపుస్తకాలు లేక భూమికి సంబంధించిన ఇతర డాక్యుమెంట్లు ఏవైనా ఉన్నట్లయితే వాటిని రెవెన్యూ సిబ్బందికి చూపాలని మండల తహశీల్దారు జి. నాంచారయ్య రైతులను కోరారు. గురువారం మండల పరిధిలోని సిరిపూడిలో చేపట్టిన రీ సర్వే పనులను ఆయన పరిశీలించి మాట్లాడుతూ ఎలాంటి భూ వివాదాలకు తావులేకుండా నిజమైన భూయజమానికే భూమి దక్కేందుకు రీసర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తొలుత గ్రామంలో రీ సర్వే ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సర్వేలో డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారాయణ, మండల సర్వేయరు వి. విజయ్‌గోపాల్, ఇన్‌చార్జి ఆర్ఐ కోటేశ్వ రరావు, పంచాయితీ కార్యదర్శి ఎస్ఎం రహంతుల్లా, విఆర్ఓ కరీముల్లా, టిడీపీ నాయకుడు శ్రీహరి, విఆర్ఏ లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# తీరంలో విషాదం...

(మొదటిపేజీ తరువాయి)

చెందిన నోసిన జెస్సిక(15), నోసిన మాధవ(25 ), నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం కొల్లగుంట గ్రామానికి చెందిన కొండాబత్తిన యామిని(16) తదితరులు గుర్తించడం జరిగింది. మొత్తం 5 మంది గురువారం ఉదయం సముద్ర స్నానం కోసం సింగరాయ కొండ సమీపంలోని పాకల బీచ్ వద్దకు వెళ్లారు. ఒక్కసారిగా పెద్ద అలలు రావడంతో మొత్తం ఐదు మందిలో ఒకరిని స్థానిక జాలర్లు రక్షించగా, మిగిలిన నలుగురు గల్లంతు అయ్యారు. ఇందులో ముగ్గురు ఆ అలల తాకిడికి తట్టుకోలేక మృత్యువాతకు గురయ్యారు. గల్లంతయిన మరొకరి ఆచూకీ ఇంకా తెలియరా లేదు. సముద్రపు అలల ధాటికి గల్లంతయిన మరొకరి కోసం మెరైన్ పోలీసులు స్థానిక జాలర్ల సహకారంతో వెతుకులాట ముమ్మరం చేశారు. మృతులు ముగ్గురు కూడా రక్త సంభంధికులని తెలుస్తోంది. తమ గ్రామానికి చెందిన ఇద్దరు యువతులు సముద్రపు స్నానానికి వెళ్లి మృత్యువాత పడ్డారని తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో రోదనలతో శివన్న పాలెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మూడు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సింగరాయకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. జరిగిన సంఘటన పట్ల పలువురు నాయ కులు వెంటనే స్పందించారు. సుఖ, సంతోషాల మధ్య మూడు రోజుల పాటు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్న ఆ ముగ్గురు ముక్కనుమ రోజున మృత్యువాతకు గురికావడం పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎం.పి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మెరైన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్యన్నారాయణ (సత్య), రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.



### సముద్ర స్నానానికి వచ్చి ప్రాణాలు కోల్పోవడం బాధాకరం : మంత్రి స్వామి

పాకల సముద్ర తీర ప్రాంతంలో నలుగురు మృతి చెందిన ఘటనపై మంత్రి డా. డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే గురువారం సాయంత్రం పాకల సముద్ర తీర ప్రాంతంలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీలక్ష్మి, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు లతో కలిసి సంఘటన స్థలాన్ని మంత్రి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మృతదేహాలకు వెంటనే పోస్ట్ మార్టం చేసేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. తీర ప్రాంతం దగ్గరే ఉండి గల్లంతయిన మరో మృతదేహం కోసం గాలింపు చర్యలను స్వయంగాపర్యవేక్షించారు. మృతుల కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించారు.

తీర ప్రాంతం లో నలుగురు మృతి చెందడం దురదృష్టకర మని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్వామి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా బీచ్‌ల దగ్గర అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు, మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులు స్థానికులు ఉన్నారు. సాయంత్రం కందుకూరు ఏరియా ఆసుపత్రిలో స్థానిక శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు నాగేశ్వరరావుతో కలిసి మృతు దేహాలకి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసాను ఇచ్చారు.

# జువ్వలేరు, బుచ్చన్నపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది



పొదిలి,మేజర్‌న్యూస్: మండలంలోని జువ్వలేరు, బుచ్చనపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ రైతులతో ముఖాముఖి నిర్వహించారు.కాయ ఈగ ఆశించినప్పుడు నష్టం బయటికి కనిపించదు. దీని పిల్ల పురుగులు కాయలోపులే ఉండి గింజల్ని తినేస్తాయి.మరియు తల్లి పురుగు లేత పిందె దశలో కాయ పై గుడ్లు పెడుతుంది ఈ పురుగు అన్ని దశలోను కాయలోపలే పూర్తి చేసుకుని తల్లి పురుగు మాత్రమే బయటికి వస్తుంది.దీని నివారణకు పిందె దశలో 5 శాతం వేప గింజల కషాయం పిచికారి చేసినట్లుఐతే గుడ్లు పెట్టకుండా ఆపవచ్చు అన్నారు. గింజ గట్టి పడే దశలో డైమితొయెట్ 2ఎంఎల్ లేదా ప్రొఫెనోఫాస్ 2 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు.మండల ఉద్యానవన అధికారి సంధ్యా మాట్లాడుతూ మిరప పంటలో తామర పురుగు మరియు నల్లి ఉధృతి గమనించడం జరిగిందన్నారు.తామర పురుగు నివారణకు అధిక మోతాదులో నత్రజని ఎరువును వాడకూడదని తెలియజేశారు. మల్చింగ్ మరియు బులుగు అట్టలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. రైతులు భాస్వరం ఎరువు ఎక్కువగా ఉండే వాటిని పూర్తిగా ఆపివేయాలన్నారు. బలం మందులైన మ్యక్స్-4గ్రాములు,19.19.19 ,43.0.45 పైపాటుగా అందించాలి. నల్లి నివారణకు ఓమైట్ లేదా అబాసిస్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ వ్యవసాయ సహాయకులు,ఆ గ్రామల రైతులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలసిన ఫారెస్ట్ సెటిల్మెంట్ నూతన ఆఫీసర్ జాన్సన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్. జాన్సన్ గురువారం ఉదయం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాని మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందచేశారు.



## యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 'క్యారమ్ బోర్డు పోటీలు ప్రారంభించిన గునుపూడి , మీగడ

పొదిలి, మేజర్‌న్యూస్ : స్థానిక మిస్టర్ టీ షాప్ నందు యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్యారమ్ బోర్డు టోర్నమెంట్ ను గురువారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండలం టీడీపీ అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డిలు ప్రారంభించారు. సందర్బంగా గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పిల్లలు, పెద్దలు కేవలం సెల్ ఫోన్లకు పరిమితమై, శారీరక శ్రమ అనేది లేకుండా ఆటలు ఆడుతున్నారని, పండుగల సందర్భంగా అయినా మానసిక ఉల్లాసం, శారీరక శ్రమ కొరకు ఆటలు పోటీలు పెట్టి యువతను ప్రోత్సహించాలని, అందుకు తాము సహకారం అందిస్తున్నామని అన్నారు.ఈసందర్బంగా గునుపూడి భాస్కర్, మీగడ ఓబులరెడ్డి కలసి కొద్దిసేపు క్యారమ్ బోర్డు ఆడి యువకులను ఉత్తేజపరిచారు. క్యారమ్ బోర్డు టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మాగులూరి శివ ప్రణీత్ షీల్డ్ బహుకరించారు. కార్యక్రమంలో చెరుకూరి వెంకట సుబ్బారావు, డేవిడ్ భూషణం, మిస్టర్ టీ షాప్ యాజమాన్యం, యువకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

రూపొందించి ఆమేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అమలు చేయాలన్నారు. జిల్లాలో 2024 సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 872 కేసులు నమోదు కాగా అందులో 389 మంది మరణించడం జరిగిందని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి.టి.సి. ఆర్.సుశీల, డిఎస్పి సురేష్ బాబు, ఆర్.అండ్‌బి ఎస్.ఈ దేవానందం, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా. జమున, డి.ఎంహెచ్.ఓ డా. వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్థక అధికారి బేబీరాణి, ఏ.పి.ఎస్. ఆర్.టి.సి ఆర్.ఎం సుధాకర్, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఎన్హెచ్ఎఐ పిడి విద్యాసాగర్, జిల్లాలోని మున్సిపల్ కమీషనర్లు, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో రాష్ట్ర స్థాయి డిజే క్రికెట్ మెగా టోర్నమెంట్

మొదటిపేజీ తరువాయి

ఉండవల్లి రాము, కె. అప్పాజీ, శివ, పల్లపోతు దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి రూ.3లక్షలు, ద్వితీయ బహుమతి రూ 2 లక్షలు, తృతీయ బహుమతి లక్ష, బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ బెస్ట్ ఫీల్డర్‌లకు కూడా మంచి బహుమతులు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా బికే అపార్ట్మెంట్లో స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ బ్రోచర్‌ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, నామినేని కిరణ్ కుమార్, బచ్చరబోయిన శ్రీనివాసరావు, ప్రేమ్, వలి చీదెళ్ళ యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## 18న ఎన్టీఆర్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి

ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పార్టీ నాయకు లకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు అందరూ తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

## ఇండస్ట్రియల్ నోడ్స్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

మొదటిపేజీ తరువాయి



వారీగా సమీక్షించారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇండస్ట్రియల్ నోడ్స్ అభివృద్ధిలో భాగంగా దొనకొండ, పామూరు ప్రాంతాల్లో చేపట్టనున్న భూ సేకరణ వివరాలను జిల్లా కలెక్టర్, ఎపిఐఐసి ఎండికు వివరించారు.

## బోగస్ పింఛన్లపై విచారణ



చీమకుర్తి, మేజరన్యూస్: బోగస్ పింఛన్లు పొందిన వారిని గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక వైద్యుల బృందం గురువారం చీమకుర్తి మండలంలో పర్యటించింది. పక్షవాతం, నరాల బలహీనత మంచానికే పరిమిత మైనట్లు రూ.15000 పెన్షన్ తీసుకుంటున్న 20 మంది పెన్షన్ లబ్ధిదారుల ఇళ్ల వద్దకు ప్రత్యేక వైద్య బృందం వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేపట్టినట్లు ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. వైద్య బృందంలో ఆర్థోపె డిక్ డాక్టర్ అశోక్ కుమార్, జనరల్ మెడిసిన్ డాక్టర్ కేపీ చారి, బండ్లమూడి హెచ్ సి డాక్టర్ కమల ఉన్నట్లు ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. చీమకుర్తి మండలంలోని బండ్లమూడి-1 పెన్షన్, గోనుగుంటలో- 1 పెన్షన్, కె.వి పాలెంలో- 1 పెన్షన్, దేవరపాలెంలో- 2 పెన్షన్లు, పులికొండలో - 2 పెన్షన్లు, ఆర్ ఎల్ పురంలో-1 పెన్షన్, చంద్రపాడులో-1 పెన్షన్, బూదవాడలో- 2 పెన్షన్లు, పి.నాయుడుపాలెంలో-5పెన్షన్లు, పల్లమల్లిలో-1పెన్షన్, తొర్రగుడి పాడులో-1 పెన్షన్, చినరావిపాడులో-2 పెన్షన్‌లను పరిశీలించడం జరిగిందని ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి శంకర్, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు..

## డయాలసిస్ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఉగ్ర తనిఖీ



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. డయాలసిస్‌కి వచ్చే పేషెంట్లకు ఎటువని ఇబ్బందులు రాకుండా చూడాలని మరియు అక్కడ సౌకర్యాలను గురించి కిడ్నీ రోగులను అడిగి తెలుసుకున్నారు. అధునాతన డయాలసిస్ పరికరాల ద్వారా వైద్య సేవలను మెరుగుపర్చాలని సిబ్బందిని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన ప్రభుత్వ వైద్యశాలలో సేవలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో 6 నెలల వ్యవధిలో దాతల సహాయంతో కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ తిరుపతిరెడ్డి, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, హెచ్‌డిఎస్ కమిటీ సభ్యులు రహిమాన్, బుల్లా బాలబాబు, కోమలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వెంగనగుంట గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, మండల టిడిపి నాయకులు వాకా సత్యనారాయణ కుమారుడు అవినాష్ రాధారెడ్డిల వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివాహ రిసెప్షన్ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పలువురు ప్రముఖులు నాయకులు పాల్గొని నూతన దంపతులు అవినాష్ రాధారెడ్డిలను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు పిడుగు బాబురావు, పి.రవికుమార్, సర్పంచ్ మద్దిశెట్టి శైలజ నరసింహ, బొబ్బూరి రమేష్, పోకల మాల్యాద్రి, పలువురు నియోజకవర్గ, మండల నాయకులు, గ్రామస్థులు, అభిమానులు పాల్గొన్నారు.

## సిమెంట్ రహదారి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె గ్రామంలో ఎస్సీ కాలనీలో నూతనంగా సుమారు 30లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రహదారి పనులు, నాణ్యతను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సిమెంట్ రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలని అదేవిధంగా త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారుకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సంక్షేమానికి అవసరమైన నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయిస్తానని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రిటైర్డ్ హైకోర్టు జడ్జి అమ్మవారి ఆలయానికి రాక



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయానికి తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.శివ శంకర్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం తరపున వేద ఆశీర్వచనం జరిపి అమ్మవారి జ్ఞాపికను అందించామని ఆలయ కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.వీరు గత ప్రభుత్వంలో డ్యూటీ సెల్ రివ్యూ కమిటీ చైర్మన్ గా కూడా వ్యవహరించారు.

## ఘనంగా రామయోగి తిరునాళ్ల మహోత్సవం



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని పొట్లపాడు గ్రామంలో జీవ సమాధి అయిన శ్రీ గుత్తికొండ రామయోగి స్వామి 114వ వార్షిక తిరునాళ్ల మహోత్సవం గురువారం కన్నుల పండగ జరిగింది. కోరిన వారికి కొంగు బంగారంలా కోరికలు నెరవేర్చే యోగిగా భక్తుల విశ్వాసం పొందిన మహా తపస్వి ఈ రామ యోగి స్వామి. పొట్లపాడు గ్రామమేకాక చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కూడా స్వామివారికి మిక్కిలిగా కొలుచుకుంటారు. భూతప్రేత పిచాచి గ్రహ బాధలు కలిగినటువంటి వ్యక్తులు స్వామిని విశ్వాసంతో మొక్కి పూజించుకుంటే కచ్చితంగా వారికి ఉపశాంతి కలుగుతుందని ఇక్కడ భక్తుల యొక్క ప్రగాఢ విశ్వాసం. స్వామివారిని ఇక్కడ వారంతా యోగితాత, రామయోగితాత అని మనసారా కుటుంబ సభ్యునిగా నమ్మి కొలుసుకుంటారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న స్వామి భక్తులు ఈ పండగ రోజు వచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటారు. ఈ సంవత్సరం కూడా ఎక్కడెక్కడో నివసించిన భక్తులు పొట్లపాడు గ్రామం చేరుకొని తమ మొక్కులను తీర్చుకుంటూ భక్తి శ్రద్ధలతో స్వామివారి పూజలో మమేకమయ్యారు. వచ్చిన భక్తులకు స్వామివారి దేవస్థానం తరుపున భోజన వసతి ఏర్పాటు చేశారు. అలాగే కమ్మ సత్రంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. రాత్రికి భక్తులు జాగారం కొరకై పాట కచ్చేరి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.

## ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య





చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తెల్ల గాంధీ బొమ్మ దగ్గర శ్రీ బద్రావతి సమేత భావన ఋషి స్వామి దేవస్థానం నందు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు, సన్నిహి తులు పాల్గొన్నారు.

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే**


అనారోగ్య సమస్యతో బాధపడుతున్న తోటవారిపాలెం గ్రామస్తులు రావూరి కోటేశ్వరమ్మ వైద్య సదుపాయం నిమిత్తం రూ.1,85,199లను ఎల్‌ఓసి ద్వారా సీఎం సహాయ నిధి నుండి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మంజూరు చేయించారు. బాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకి కృతజ్ఞతలు తెలిపారు.

## భైరవకోనలో ప్రముఖుల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో గురువారం పలువురు ప్రముఖులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఉదయం శ్రీత్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి ఇతర శివలింగాలకు పంచామృత అభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో ప్రముఖ వేదపండితులు,ఒంగోలు గురుసదన్ ట్రస్టు సీతారామాంజనేయ ప్రసాదుస్వామి, ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి, దేవస్థానం నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు, సర్పంచ్ కె.వెంకటయ్య, మాజీసర్పంచ్ యం.వి.నరసరాజు, తిరుపతిరాజు, పవన్ కుమార్, విక్రం, వెంకటసుబ్బయ్య, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు భట్టిప్రోలు భావనాఋషి కళ్యాణ మహోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామంలో నెలకొని ఉన్న తిరువీధుల వారి రామాలయంలో కొలువై ఉన్న శ్రీ భద్రావతి సమేత భావనాఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగ శుక్రవారం నిర్వహించబడుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రముఖ సిద్ధాంతి తిరువీధుల కాళిదాసు ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని వారు తెలిపారు.శుక్రవారం జరుగుతున్న కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో తిరువీధుల వెంకటేశ్వర్లు(యూత్)నాగమణి దంపతులు కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహ కులు తెలిపారు.శనివారం ఆలయ సమీపంలో అన్న సమారాధన నిర్వహించనున్నట్లు కూడా వారు తెలి పారు.ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని వారు కోరారు.

## గ్రామస్తులను ఆకట్టుకొన్న చిన్నారుల కోలాటం



మార్టూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన కోలాటం గ్రామస్తులను ఆకట్టుకొంది. హైస్కూల్ విద్యార్థులతో కోలాటం నిర్వహించారు. ప్రజా సంఘాల గేయాలు, విద్యార్థుల నృత్యాలు గ్రామస్తులను ఆకర్షించాయి. కోలాటం మాస్టారు రాజా రమేష్, ప్రజాసంఘాలు గాయకుడు అనిల్ పాటలు ఆకట్టుకున్నాయి. రైతుల బాధలు, మహిళల రక్షణాలు,నిరుద్యోగులకు బాధలు తదితర అంశాలతో పాడారు. ఈ కార్యక్రమాన్ని సి.పి.ఎం జిల్లా కార్యదర్శి గంగయ్య ప్రారంభించారు. యడవల్లి ప్రసాద్, రమేష్, ఏడుకొండలు, బొడ్డు గంగరావు, దాసరి వసంత రావు, బొడ్డు చంద్రశేఖర్, కండిమల్ల నాగేశ్వరరావు, ప్రభుదాస్, రవి, అమరేశం శ్రీను, సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బద్రావతి సమేత భావనా ఋషి స్వామి ఊరేగింపు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి అనే శ్రీ బద్రావతి సమేత భావన ఋషి స్వామి వారి సేవా మహోత్సవ కార్యక్రమం తరాల నుండి జరుపుతున్నాము అని దేవస్థానం చైర్మన్ దివి రాంబాబు అన్నారు. గురువారం చెరుకుపల్లిలో అధ్యక్షులు దివి రాంబాబు ఆధ్వర్యంలో శ్రీ బద్రావతి భావన ఋషి స్వామి వారి గ్రామ ఊరేగింపు (సేవ) కార్యక్రమం నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో, వేషధారణ కళాకారుల నృత్యాలతో ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలోని ప్రజలు పద్మశాలి సంఘీలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమర్తి రత్తయ్య, దివి వెంకటేశ్వరరావు, గుర్రం దేవల రావు, రంగయ్య పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో కళ్లముందే అన్నయ్య గుండె పోటుతో చనిపోవటంతో ఆ మరణ వార్త విని అదే హాస్పిటల్‌ల్లో నిముషాల వ్యవధిలో తమ్ముడు హఠాన్మరణం చెందిన హృదయ విదారక ఘటన 14వ వార్డు గొల్లపాలెంలో బుధవారం జరిగిన సంగతి తెలిసిందే. అయితే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య గురువారం పట్టణంలోని గొల్లపాలెంలో వారి స్వగృహం కు చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ వైపు తండ్రి చనిపోయి కుటుంబ భారం మోస్తున్న పెద్ద కొడుకు గుండెపోటుతో మృతి చెందటం, ఆ వెంటనే తమ్ముడు కూడా మృతి చెందటం తన హృదయాన్ని కలచి వేసిందని అన్నారు. ఇలాంటి ఘటన పగవారి ఇంట కూడా జరగకూడదని మానవత్వం మంట కలిసిపోతున్న ఈ రోజుల్లో ఇలాంటి అన్నదమ్ములు ఉండటం ఎంతో అరుదు అన్నారు. అలాంటి వారి ఇరువురు మన మధ్య లేకపోవడం ఎంతో దురదృష్టకరమన్నారు. భర్తను కోల్పోవడంతో పాటు తన ఇద్దరి కొడుకులు ఒకేసారి మృతి చెందటంతో ఆ తల్లి బాధ చెప్పలేనిది అన్నారు. మృతుల కుటుంబానికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని చెప్పారు. ఈ కష్టం కాలంలో కుటుంబ సభ్యలు ధైర్యంగా ఉండాలని ఆయన వారికి చెప్పారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నేతలు, పలువురు కూటమి నాయకులు ఉన్నారు.

# రీ సర్వే ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో గ్లోరియా




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ ఉత్తర్వులననుసరించి రెవిన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో పిట్టలవానిపాలెం మండలంలోని కోమలి గ్రామములో గురువారం రీ సర్వే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బాపట్ల డి ఐ ఓ, పిట్టలవానిపాలెం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల సర్వేయర్ , గ్రామ సర్వేయర్, గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఆర్డీవో గ్లోరియా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కోమలి గ్రామంలో 1198 ఎకరాలు విస్తీర్ణం ను నాలుగు బ్లాక్స్ గా నాలుగు టీంలు ఈనెల 20 వ తేదీ నుండి పట్టా భూములు సర్వే జరుగుతుందని, ప్రస్తుతం రైతులకు నోటీసులు తయారు చేసి సర్వీస్ చేయడం జరుగుతుందని, ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టత్మక సర్వే ని ఉపయోగించుకొని రైతుల భూ సమస్య లను పరిష్కరించుకోవాలని కోరారు. 17.01.25 ఉదయం 10.30 కు గ్రామ సభ ను సచివాలయం లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పండుగల సంద ర్భంగా క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీ యమని టిడిపి యువనేత, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ అన్నారు. గురువారం మండలకేంద్రమైన సి.ఎస్.పు రం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న కె.యస్.రాయల్ ఎస్వీప్రసాద్ మెగా క్రికెట్ టోర్నమెంట్ నందు గురువారం జరిగిన మ్యాచ్‌లో విజేతలకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా ఆకు పాటి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామీణ వాతావరణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కె.యస్.రాయల్ ఎస్వీప్ర సాద్ అభిమానులు మూడు జిల్లాల స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయమని ఈ సంద ర్భంగా టోర్నమెంట్ నిర్వాహ కులకు అభినందనలు తెలుపు తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంకటేష్, పలువురు స్థానికులు, ఆకుపాటి మిత్రబృందం ఉన్నారు.

# డాక్టర్ వెంగయ్యకు ఆత్మీయ అభినందన సత్కారం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షు డు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) ఇటీవల అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల యం న్యాయ కళాశాలలో న్యాయవిభాగంలో పిహెచ్‌డి డాక్టరేట్ సాధించిన సందర్భంగా మండల కేంద్రమైన సి.ఎస్.పురం పంచాయతీ సర్పంచ్ నివాస గృహంలో బుధవారం సాయంత్రం డాక్టర్ వెంగయ్యను పంచాయ తీ సర్పంచ్ శ్రీరాంపద్మావతి, నరసింహ, లక్ష్మీదేవి కుటు ంబ సభ్యులు ఘనంగా పూలమా లలు వేసి శాలువా లతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రానున్న రోజు ల్లో డాక్టర్ వెంగయ్య మరింత ఉన్నతస్థాయిలో రాణిం చి ఉన్నత పదవులు పొంది సమాజానికి ప్రజలకు మరిన్ని సేవ లు అందించాలని కోరుకుంటున్నట్లు అన్నారు. ఈ కార్యక్ర మంలో సన్మానగ్రహీత, మండల టిడిపి అధ్యక్షు డు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మం డల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివా సులు, సర్పంచ్ శ్రీరాంపద్మావతి కుటుంబసభ్యులు, చెర్లోపల్లి సర్పంచ్ కామనబో యిన వెంకటస్వామి, ఉపసర్పంచ్ పి.నరసయ్య, ఏ.రామ కృష్ణం రాజు, పునుగుపాటి రవికుమార్, జె.లక్ష్మీదేవి, బొబ్బా రి రమేష్, పోకల రవిచంద్ర, బత్తుల వెంకటాద్రి, కె.వెంకట కొం డయ్య, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం



పామూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని గోపాలపురంలో నిర్వహిం చిన సంక్రాంతి సంబరాల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో బోయిన రాయుడు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందచేసిన ఎమ్మెల్యే



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పేర్నమిట్ట గ్రామం 41వ డివిజన్‌లో ఇవరం గోవింద్ కుమారుడు ఇవరం వెంకట సాయికి 8,88,797 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సంతనూతలపాడు నియోజకవర్గ శాసనస భ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ వారి ఇంటికి వెళ్లి అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కందుకూరి బాబు, నూకతోటి రాఘవ రావు, దగ్గుపాటి హనుమంతరావు, పెనుబాకు బ్రహ్మయ్య, మన్నం పోలయ్య, కైలా శ్రీనివాసరావు, దాసరి కోటేశ్వరరావు, తాటి అనిల్, కంకణాల హరిబాబు, అట్లూరి బ్రహ్మయ్య, పోతినేని శ్రీనివా సరావు, తాతినేని రాము, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత అందరి బాధ్యత: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: రోడ్లపై ప్రమాదాలను తగ్గించేం దుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వాహన చోదకులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గురు వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా, కలెక్టరు కార్యాల యంలో రహదారి భద్రత కి సంబంధించిన ప్రచార బ్యానర్స్, పోస్టర్స్ ను ఆయన విడుదల చేశారు. రహదారి భద్రతా మాసోత్సవాలు ఈ నెల 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహింపబడతాయని ఆయన వెల్లడించారు. అనుకో కుండా సంభవించే రోడ్డు ప్రమాదాల వలన ఎన్నో కుటుం బాలు రోడ్డున పడుతున్నాయని, ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఈ ప్రమాదాల సంఖ్య ను జీరో కు తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని ఆయన కోరారు. రహదారి భద్రత అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి లో రహదారి భద్రత పై అవగాహన పెంచేందుకు గాను రహదారి భద్రతలో అనుబంధ శాఖలు అయిన రవాణా, పోలీస్, రహదారి ఇంజనీరింగ్, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వంతో కలసి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె. పరందామరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. విజయమ్మ, డి సి హెచ్ ఎస్ శేషు కుమార్, బాపట్ల డిపో మేనేజర్ బి. శ్రీమన్నారాయణ , రోడ్ సేఫ్టీ ఎన్జీఓ రాజా సాల్మన్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సాహంగా క్రికెట్ పోటీలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పూరిమెట్ల గ్రామంలో తెలుగు సంవత్సరంలోని ఉగాది, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీలలో మొత్తం 16 జట్లు పాల్గొన్నాయి. గత మూడు రోజులుగా 16 జట్టులకు హొరాహొరీగా క్రికెట్ పోటీలు జరిగాయి. ఈరోజు జరిగిన ఫైనల్స్ లో ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన ఈదర అంకమ్మ తల్లి జట్టు మొదటి బహుమతి గెలుపొందారు. గుంటూరు జిల్లా తెల్లబాడు గ్రామానికి చెందిన తెల్లవాడు జట్టు రెండో బహుమతి గెలుపొందారు. మొదటి బహుమతి రూ.25116లను ఏపీ రాష్ట్ర రైతు మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి బహుకరించారు. రెండో బహుమతి రూ.15116లను ఎంపీటీసీ చింతలపల్లి వెంకటేశ్వరరావు బహుకరిం చారు. గెలుపొందిన ఇరు జట్లకు మాజీ ఎంపీపీ మస్తాన్ రావు, ఎంపీటీసీ చింతలపల్లి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు ఎన్.నారాయణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూరిమెట్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, యువకులు, గ్రామస్తులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా స్వామి వార్ల ఊరేగింపు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా మండలంలోని పోలవరం గ్రామంలో స్వామి వార్ల ఊరిగింపు కన్నుల పండుగ సాగింది. గంగ పార్వతి సమేత చెన్నమల్లేశ్వర స్వామి వార్లు, రుక్మిణి, సత్య భామ సమేత వరద వేణు గోపాల స్వామి వార్లను గ్రామ పుర విధుల్లో గ్రామస్థులు ఉత్సాహం ఊరిగింపు నిర్వహించారు. అర్చక స్వాములు దుర్భాకుల సీత రామశాస్త్రి, శ్రీనివాస రావు వేదా మంత్రాలు నడుమ స్వామి వార్ల ఊరిగింపు నిర్వహించారు. గ్రామస్తులు వారు పోసి, కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందచేశారు.

# వాలీబాల్ టోర్నమెంట్ లో రన్నర్స్ గాదె యువసేన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: సంక్రాంతి సంబరాలలో భాగంగా మండలం లోని గోకరాజు నల్లిపోయిన వారి పాలెం గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెం ట్ లో గాదె యువసేన తరుపున పాల్గొని ద్వితీయ స్థానం పొందిన క్రీడాకారులకు అభినందనలు తెలిపిన వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి, మారు బోయిన శ్రీనివాస్ రెడ్డి, డేగల రవి రెడ్డి.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక



కొండేపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండపిలో 27 ఏళ్ల క్రితం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ (1996-98) బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ కలయిక గురువారం కొండపిలో జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో విద్యానభ్యసించిన పూర్వ విద్యార్థులు వారి గత స్మృతులు తోటి వారితో పంచుకున్నారు. ప్రస్తుతం కొండపితో పాటు, జిల్లా, రాష్ట్రం, దేశంలోని వివిధ ప్రాంతాలలో వారి జీవిత లక్ష్యాలను సాధించుకునే దిశగా చేస్తున్న పోరాటాలు. జీవితంలో సెట్టిల్ అయినవారు వృత్తి, ఉద్యోగ రీత్యా కొనసాగాతున్న జీవితాల విశేషాలు మిత్రులతో పంచుకున్నారు రాబోయే రోజులో మిత్ర బృందం మరల సమావేశం అయినప్పుడు తీసుకోవాల్సిన నిర్ణయాలు మిత్రులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా తమ జ్ఞాపకాలు పదిల పరిచ్చుకునేందుకు అలా నాటి మిత్రులు ఫోటోలు దిగారు.అందరు సంక్రాంతి సందర్భంగా గ్రామాలకు చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన గెట్ టు గెదర్‌లో అందరు ఆనందంగా గడిపారు.

## పోలీస్ స్టేషన్‌ను సిఐ తనిఖీ




కొండేపి, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో కొండేపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సోమశేఖర్ గురువారం సాధారణ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరును, స్టేషన్లో ఉన్నటువంటి సీడి ఫైల్స్‌ను తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి గ్రామానికి కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్థాయి వరకు ఒక అధికారి నియమించడం జరిగింది. వారు గ్రామాల్లో అనునిత్యం పర్యటిస్తూ గ్రామంలో జరిగే ప్రతి విషయాన్ని గురించి సమాచారాన్ని సేకరించి ఎస్ఐకి తెలియపరచాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసెంబ్లీ కార్యక్రమాలు జరగరాదని, పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోలీస్ సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ దొంగతనాలు గురించి, సోషల్ మీడి యా కేసులు గురించి, సమాజంలో జరిగే నేరాలు గురిం చి, యాక్సిడెంట్‌ల గురించి, గాంజా కేసుల గురించి, మహి ళలు చిన్నపిల్లలు మీద జరుగు నేరాలు గురించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో యస్ఐ ప్రేమ్ కుమార్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## మోక్షగుండం, పందిళ్లపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని మోక్షగుండం గ్రామం, పందిళ్లపల్లి గ్రామాలలో మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న పైరును పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఉద్యాన శాఖ అధికారి శ్వేత మాట్లాడుతూ మిరప పైరులో రసం పీల్చు పురుగులకు నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి, ఉద్యాన శాఖ విస్తరణ అధికారి శేషగిరి, వ్యవసాయ విస్తరణ అధికారి నారా ఆది గణేష్, గ్రామ పట్టుపరిశ్రమ శాఖ సహాయకులు సరస్వతి, రైతులు పాల్గొన్నారు.

# మంద జగన్నాథం చిత్రపటానికి ఘన నివాళి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఇమ్మడి చెరువు గ్రామంలో స్థానిక ఎమ్మార్పీఎస్ జెండా దగ్గర కనిగిరి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో ఇన్చార్జి జెపి రాజు మాదిగ వెలిగండ్ల మండల ఉపాధ్యక్షులు పల్లెపోగు యోహన్ మాదిగ వీరి ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో హఠాత్ మరణం చెందిన మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండల ఎంఆర్పిఎస్ తరఫున ప్రాగాడ సానుభూతి తెలిపారు. ఆయన నాగర్ కర్నూల్ లోక్సభ నియోజకవర్గం నుండి నాలుగుసార్లు గెలుపొందారు. ఆయన మాదిగ సమాజం కోసం పార్లమెంటులో గొంతు విప్పిన తొలి తరం నేత మందకృష్ణ అన్న చేస్తున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ఎల్లప్పుడూ అండగా నిలిచిన నాయకుడు అతి త్వరలో ఎస్సీ వర్గీకరణ అమలు కాబోతున్న సమయానికి ఆయన మన మధ్య లేకుండా పోవడం బాధాకరమని ఆయనకు ఘనంగా అశ్రు నివాళితో జోహార్ మంద జగన్నాథం అన్నకి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, సి.ఎస్.పురం మండల ఎంఎస్‌పి నాయకులు నేదురుపల్లి బెంజిమెన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలబద్ర రవి మాదిగ, జుటికే సుదాకర్, జుటికే ఐజాక్, జుటికే డేవిడ్, జుటికే ఇజ్రాయేల్, పాస్టర్ నెహెమ్యా, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఆయన ఘనంగా నివాళులర్పించడం జరిగినది.

# యువత తల్లిదండ్రులలో ఆలోచన మార్పు రావాలి




అద్దంకి, మేజర్‌న్యూస్: మైనర్ యువత పట్ల వారి తల్లిదండ్రులలో ఆలోచన మార్పు రావాలని సీఐ ఆరాధ్యులు సుబ్బరాజు అన్నారు. అద్దంకి సిఐగా ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన పి. కృష్ణయ్య వీఆర్ కు కేటాయించడంతో ఆస్థానంలో ఏ సుబ్బరాజును జిల్లా ఎస్పీ నియమించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. గతంలో 2017 నుంచి 2019 మే వరకు ఎస్ఐగా అద్దంకిలో పని చేసిన అనుభవం ఉందన్నారు. సీఐగా పదోన్నతి పొందిన తరువాత నెల్లూరు జిల్లాలో పని చేస్తూ బదిలీపై అద్దంకి వచ్చినట్లు చెప్పారు. ఇటీవల చోటు చేసుకుంటున్న ప్రమాదాల్లో ఎక్కువ శాతం మైనర్ యువకులు మృత్యువాతకు గురవుతున్నారన్నారు. ద్విచక్రవాహనాలను వారికి ఇవ్వడం పట్ల తల్లిదండ్రుల ఆలోచన మారాలన్నారు. అద్దంకి పట్టణంలో రవాణా సమస్య అధికంగా ఉందని, దాన్ని నియంత్రిం చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కోడిపందాలు, జూదం, గంజాయి వినియోగం విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ముందుగా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి, లక్ష్మీనరసింహస్వామి వార్ల దేవాలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సిబ్బంది, పలువురు ప్రజాసంఘాల నేతలు నూతన సిఐకు అభినందనలు తెలిపారు.

# మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులల్లో మౌలిక వసతులు కల్పనలో ఎక్కడ రాజీలేకుండా ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణ వార్డు ప్రజలు ఫిర్యాదులు మేరకు గురువారం కనిగిరి పట్టణంలోని 11వ వార్డులోని డ్రైవర్స్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. వార్డులో నీటి సమస్య, వీధి లైట్స్, డ్రైనేజీ కాలువల నిర్మాణం తదితర సమస్యలను తెలియ జేయగా దశలు వారీగా ప్రజలు సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వార్డులలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజలు సమస్యలను త్వరగతిన పరిష్కరిస్తామని తెలియజేయగా ప్రజలు సంతోష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వర రావు, ఎమినిటీస్ సెక్రటరీ షంషేర్, స్థానిక నాయకులు షేక్ రాజా మస్తాన్, కరీం బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి: ఏఓ రాధ




పామూరు, మేజర్‌న్యూస్: పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని పామూరు మండల వ్యవసాయాధికారి కె.రాధా అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఇనిమెర్ల, తూర్పు కట్టకిందపల్లి గ్రామంలో నిర్వహించారు. రైతులు సాగుచేసిన వరి పంటలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఓ రాధ మాట్లాడుతూ సున్నా వడ్డీ పంట రుణాలు రైతుల ఖాతాలో జమ కావాలన్నా, పంటల బీమా అందాలన్నా, పంటల నమోదు తప్పనిసరి అన్నారు. రైతులు సాగు చేసిన పంటలను ఆర్బికేలో సిబ్బంది చేత పంటను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రిక ల్చర్ అసిస్టెంట్‌లు, సుబ్బారావు, యామిని, రైతులు పాల్గొన్నారు.

# రోడ్లపై పెంపుడు జంతువులు సంచరిస్తే యజమానులపై చర్యలు




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు ఎస్సై కె.మాధవరావు మాట్లాడుతూ మీ పెంపుడు జంతువులు గేదెలు, దున్నలు, ఆవులు, ఎద్దులు మొదలైనటువంటి వాటిని బాధ్యత రహితంగా రోడ్ల పైన వదిలేయడం వలన వాటి కారణంగా ఏవైనా రోడ్ యాక్సిడెంట్‌లు జరిగితే సదరు పెంపుడు జంతువుల యజమానుల పైన క్రిమినల్ కేసులు నమోదు పరచి చట్టపరమైన చర్యలు తీసుకోనబడునని తెలియ చేశారు. పైన తెల్పిన జంతు వుల యజమానులు వాటి సంరక్షణ విషయంలో తగు చర్యలు తీసుకొని విచ్చల విడిగా మీ పెంపుడు జంతువు లను వదలకుండా ఉండి పోలీస్ వారు తెలియచేసే సూచనలు, సలహాలు పాటిం చని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కలగట్ల వద్ద పొగాకు కూలీల ట్రాక్టర్ బోల్తా





బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని కలగట్ల గ్రామం వద్ద పొగాకు కూలీలు ట్రాక్టర్‌పై వెళుతుండగా ట్రాలీ బోల్తా పడడంతో ఇద్దరు మృతి, మరో ఐదుగురికి గాయాలయ్యాయి. మృతులు మార్కాపురం యం.భూపతిపల్లి గ్రామానికి చెందిన మెడం కాశయ్య, మల్లాపురం శ్రీనుగా గుర్తించారు. క్షతగాత్రులను కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గుండె పోటు తో వి ఆర్ ఓ రత్నాకర్ మృతి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండలం లోని ఐలవరం గ్రామంలో వి ఆర్ ఓ గా పని చేస్తున్న టి రత్నాకర్(42) బుధ వారం రాత్రి గుండె పోటుకు గురై అక స్మాత్తుగా మృతి చెందారు.కొల్లూరు మండలం చింతల్లంక గ్రామానికి చెందిన రత్నాకర్ గత 4 సంవత్సరాలుగా ఐలవరం గ్రామ విఆర్ఓగా పనిచేస్తున్నారు. ఈయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈయన భౌతిక కాయాన్ని మండలం లోని సహ సిబ్బంది తో పాటు రెవిన్యూ సిబ్బంది గురువారం సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రత్నాకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో తహసీల్దార్ ఎమ్ శ్రీనివాసరావు కూడా ఉన్నారు.

## రైతులకు ఏఓ సూచనలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని బచ్చులవారిపాలెం (పుల్లారిపాలెం) కొత్తపాలెం(చల్లారెడ్డి పాలెం 2) గ్రామాలలో గురువారం మండల వ్యవసాయ అధికారి ఐ.విశ్వనాథ్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మినుము పంట పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జశ్వంత్, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్ జ్యోతి, రైతులకు పాల్గొన్నారు.

## పట్టణ విద్యుత్ లైన్ మెన్ బాధ్యతలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణ విద్యుత్తు లైన్ మెన్‌గా జి.కృష్ణకుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. కనిగిరి పట్టణంలో సహాయ లైన్‌మెన్‌గా పనిచేస్తూ పదోన్నతిపై సి.ఎస్.పురం పట్టణం లైన్‌మెన్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పట్టణ లైన్‌మెన్‌గా భాధ్యతలు చేపట్టిన కృష్ణకుమార్‌ను మండల విద్యుత్ ఎఇ షేక్ నాయబ్ రసూల్, విద్యుత్ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయం

రౌండప్ 2024

ఏపీపీఎస్సీ/టీజీపీఎస్సీ, గ్రూప్–1, 2, జె.ఎల్ వంటి పోటీ పరీక్షలతోపాటు డీఎస్సీ, ఎస్.ఐ.ఆఫ్ పోలీస్, ఆర్.ఆర్.బి, ఎస్ఎస్సి, బ్యాంక్ తదితర పోటీ పరీక్షలలోనూ, ఎడ్‌సెట్, లా సెట్ వంటి ఎంట్రన్స్ పరీక్షలలో జనరల్ స్టడీస్‌లో 'కరెంట్ అఫైర్స్' అభ్యర్థి విజయావకాశాలను నిర్ణయించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. **2024** సంవత్సరం ముఖ్య సంఘటనలను పోటీ పరీక్షల దృష్ట్యా రౌండప్ **2024** పేరుతో అందిస్తున్నాము.

- ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటనలో స్నార్కెలింగ్ చేశారు. సాహసాలు చేయాలనుకునేవారు తమ లిస్టులో లక్షద్వీప్‌ను చేర్చు కోవాలని సూచిస్తూ ఫొటోలను షేర్ చేశారు. ఈ పోస్ట్‌పై మాల్దీవుల మంత్రులు అభ్యంతర వ్యాఖ్యలు చేశారు. ప్రధానిని ఇజ్రాయెల్ పప్పెట్‌గా అభివర్ణిస్తూ ఓ మంత్రి దుర్భాషలు చేశారు. భారత్‌ను ఆవు పేడతో పోల్చారు. దీనిపై దుమారం రేగింది.
- బీజేపీ ఎంపీ సుకాంత మజుందార్, శివసేన ఎంపీ శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, బీజేపీ ఎంపీ సుధీర్ గుప్తా, ఎన్సీపీ ఎంపీ అమోల్ రాంసింగ్ కొల్హే, కాంగ్రెస్ ఎంపీ రాజ్ శర్మ సహా ఐదుగురు లోక్‌సభ సభ్యులు ఈ ఏడాది సంసద్రత్న అవార్డులకు ఎంపికయ్యారు. ఎంపీల సమగ్ర పనితీరును పరిశీలించి పార్లమెంట్ లో ప్రతిభ కనబర్చిన సభ్యులను ప్రతి ఏడాది ఈ అవార్డుకు ఎంపిక చేస్తారు. చెన్నైకు చెందిన ప్రైమ్ ఫౌండేషన్ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో 2010లో ఆయన చేతుల మీదుగానే ఈ అవార్డులను ప్రారంభించింది.
- అంతరిక్ష పరిశోధనలో మరో ప్రతిష్టాత్మక మిషన్ 'గగన్‌యాన్'ను 2025లో చేపడుతున్నట్టు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. తుది ప్రయోగానికి ముందు రోబో 'వ్యోమిత్ర'ను రోదసిలోకి పంపుతారు.
- మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన తమిళనాడు మంత్రి వీ సెంథిల్‌బాలాజీని క్యాబినెట్ నుంచి తొలగించేలా ఆదేశాలివ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ముఖ్యమంత్రి ప్రతిపాదన లేకుండా ఓ మంత్రిని గవర్నర్ తొలగించడం సాధ్యం కాదని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం మౌఖికంగా చెప్పింది.
- సూర్యుడిని అధ్యయనం చేసేం దుకు రోదసిలోకి పంపిన ఆదిత్య ఎల్1 లక్ష్యాన్ని చేరు కుంది. శాటిలైట్‌ను తుది కక్ష్య లోకి ప్రవేశపెట్టేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు చేపట్టిన కీలక విన్యాసం విజయవంతమైంది. గత ఏడాది సెప్టెంబర్ 2న సూర్యుడి దిశగా మొదలైన ఆదిత్య ప్రయాణం, దాదాపు 15 లక్షల కిలోమీటర్ల దూరంలో వున్న లగ్రాంజ్ పాయింట్‌ను చేరుకుంది. 126 రోజుల తర్వాత హ్యాలో కక్ష్యలోకి ప్రవేశించింది.
- 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' కమిటీకి నేతృత్వం వహిస్తున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దానిపై ప్రజలు సలహాలు, సూచనలు పంపాలంటూ విజ్ఞప్తి చేశారు.
- భారత ఆర్థిక వృద్ధి 2024లో 6.2 శాతంగా ఉంటుందని యూఎన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ అఫైర్స్ తన రిపోర్టులో తెలిపింది.
- మహారాష్ట్ర తొలి మహిళా డీజీపీగా రష్మీ శుక్లా నియమితులయ్యారు.
- ఇస్రో భారీ సమాచార ఉపగ్రహం 'జీశాట్–20' ప్రయోగాన్ని నిర్వహించేందుకు అమెరికన్ ప్రైవేట్ సంస్థ 'స్పేస్ ఎక్స్' సహాయం తీసుకుంటోంది.
- హిట్ అండ్ రన్ కేసుల్లో కొత్త చట్టం ప్రకారం శిక్షను పదేళ్లకు పెంచారు.
- కర్ణాటక శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన రామ్ లల్లా విగ్రహం అయోధ్య మందిరంలో ప్రతిష్టించనున్నారు.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతన చెల్లింపులు ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆధార్ ఆధారిత(ఏబీపీఎస్) విధానంలో జరగనున్నాయి.
- ప్రభుత్వ సేవల డిజిటల్ యాక్సెస్ కోసం రూపొందించిన కే-స్మార్ట్ యాప్‌ను కేరళ సీఎం పినరయి విజయన్ ప్రారంభించారు
- 2024 సంవత్సరం తొలిరోజునే భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎక్స్‌పోశాట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అంతరిక్ష ప్రయోగాల్లో అత్యంత క్లిష్టమైన కృష్ణ బిలాల (బ్లాక్‌హోల్) అధ్యయనమే లక్ష్యంగా పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్‌ను ప్రయోగించింది.
- మహారాష్ట్రలో నిర్మితమైన దేశంలోనే అతి పొడవైన సముద్రపు వంతెనను ప్రధాని మోదీ జనవరి 12న ప్రారంభించారు. 21.8 కిలోమీటర్ల పొడవుండే ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్(ఎంటీహెచ్ఎల్) ముంబైలోని సేవ్రి, రాయగఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతుంది. రూ.17,840 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ వంతెనకు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి పేరుమీదుగా 'అటల్ సేతు' అని నామకరణం చేశారు.
- కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర పేరుతో మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు పాదయాత్ర చేయనున్నారు. డిసెంబరు 14న మణిపూర్‌లోని థౌబల్ జిల్లాలో యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ యాత్ర మార్చి 20న ముంబైలో ముగుస్తుంది.
- 2023 మార్చి 31 నాటికి దేశంలో ఎక్కువ ప్రైవేట్ కార్లు ఉన్న నగరంగా (23.1 లక్షలు) బెంగళూరు ఘనత దక్కించుకుంది. ఢిల్లీ 20.7 లక్షల ప్రైవేట్ కార్లతో 2వ స్థానానికి పడిపోయింది.
- కరోనా నివారణలో అద్భుత ఔషధంగా ప్రచారం చేయబడిన హైడ్రాక్సీ క్లోరోక్విన్ మందు వినియోగం వల్ల మరణాల రేటు 11 శాతం వరకు పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యుహెచ్‌వో) మాజీ చీఫ్ సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్ పేర్కొన్నారు.
- స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులలో ఆల్ ఇండియా ర్యాంకుల్లో ఇండోర్, సూరత్ సిటీలు ఫస్ట్ ప్లేస్ గెలుచుకున్నాయి. ఇండోర్‌కు మొదటిస్థానం రావడం ఇది ఏడోసారి. నవీ ముంబై ఈసారి మూడో స్థానంలో నిలుచుకున్నది. బెస్ట్ పర్ఫార్మింగ్ స్టేట్స్ జాబితాలో మహారాష్ట్ర ఫస్ట్ ర్యాంక్ గెలుచుకున్నది.
- మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గమే నిజమైన శివసేన అని ఆ రాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్ తెలిపారు.
- 2027-28 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్లకుపైగా జీడీపీతో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవరించనుందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
- ప్రముఖ గాయకుడు, హిందూస్థానీ సంగీతకారుడు ఉస్తాద్ రషీద్ ఖాన్(55) కన్నుమూశారు.
- మొజాంబిక్ అధ్యక్షుడు ఫిలిప్ జసింటో నుయిషీతో ప్రధాని నరేంద్రమోదీ భేటీ అయ్యారు.
- దేశీయ రైఫిల్ 'ఉగ్రం'ను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) ఆవిష్కరించింది.
- మహిళల టీ20 క్రికెట్‌లో 1,000 పరుగులు పూర్తి చేసుకోవడంతో పాటు వంద వికెట్లు తీసిన తొలి భారత క్రికెటర్‌గా దీప్తి రికార్డు నెలకొల్పింది.
- కొత్త తరం ఆకాశ్–ఎన్‌జీ క్షిపణిని భారత్ విజయ వంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని చాందీపూర్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ పరీక్ష చేశారు.
- భూ కుంభకోణానికి సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న జార్కండ్ సీఎం హేమంత్ సోరెన్‌పై ఈడీ విచారణ మొదలైంది
- ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.
- ప్రపంచ సుందరి పోటీలకు ఈసారి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్‌లో ఈ పోటీలు ఢిల్లీ, ముంబై వేదికగా జరుగుతాయి.
- తమిళనాడు రాజధాని చెన్నైలో 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2023 ప్రారంభమయ్యాయి.
- బోయింగ్ నూతన గ్లోబల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రధాని నరేంద్ర మోదీ బెంగళూర్‌లో ప్రారంభించారు.
- తల్లిదండ్రుల నుంచి మనోవర్తి (మెయింటెనెన్స్) కోరే హక్కు పెండ్లి కాని కూతురికి ఉంటుందని అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది.
- ఆధార్ కార్డుపై ఉన్న పుట్టిన తేదీని 'జనన ధ్రువీకరణ'కు పరిగణనలోకి తీసుకోబోమంటూ ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) ప్రకటించింది.
- శ్రీరామ జన్మభూమి ఆలయం పై రూపొందించిన స్మారక పోస్టల్ స్టాంప్‌లను ప్రధాని మోదీ విడుదల చేశారు.
- ఎయిర్ ఇండియా సంస్థ తన దళంలోకి ఎయిర్‌బస్ ఏ350ని చేర్చింది.
- దేశంలో ధనిక రైతులపై పన్ను విధించటం సబబేనని రిజర్వ్‌బ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సభ్యురాలు అషిమా గోయల్ అన్నారు.
- జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగిన విక్రమ్ ల్యాండర్‌లోని 'ది లేజర్ రెట్రో రిఫ్లెక్టర్ ఎరే(ఎల్ఆర్ఏ) పరికరం చంద్రుడి దక్షిణ ధ్రువంపై లొకేషన్ మార్కర్‌గా పని చేస్తున్నట్టు ఇస్రో తెలిపింది.
- సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) చీఫ్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి దల్జీత్ సింగ్ చౌదరిని కేంద్ర ప్రభుత్వం నియమించింది.
- డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఈ ఏడాది మార్చి నాటికి బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఎగుమతి చేయనున్నది.
- సుప్రీంకోర్టు ఏర్పాటై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ వజ్రోత్సవాలను ప్రారంభించారు. అదేవిధంగా సుప్రీంకోర్టు కొత్త వెబ్‌సైట్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు.
- 'టైమ్ ఔట్' విడుదల చేసిన ప్రపంచంలో టాప్–50 నగరాల జాబితాలో ముంబై పన్నెండో స్థానంలో ఉంది. భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం ముంబై మాత్రమే
- ఔరంగ బ్రిడ్జ్‌ను గుజరాత్‌లో నిర్మించారు. బుల్లెట్ రైలు ప్రాజెక్టులో భాగంగా దీన్ని కట్టారు.
- బీహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరీ ఠాకూర్(1924–1988)కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. ఆయన శత జయంతి వేళ దేశ అత్యున్నత పురస్కారానికి ఎంపికయ్యారు.
- అయోధ్యలో కొలువుదీరిన రామ్‌లల్లా విగ్రహాన్ని 'బాలక్ రామ్'గా పిలువనున్నారు.
- దేశంలో పర్యాటక రంగాన్ని పెంచేందుకు భారత్–శ్రీలంక మధ్య కొత్తగా వంతెనను నిర్మించాలని కేంద్రం ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ వంతెనను భారత్‌లోని ధనుష్కోడి నుంచి శ్రీలంకలోని తలైమన్నార్‌ను కలిపేలా సముద్రంపై 23 కిలోమీటర్ల పొడవున వంతెన నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.
- రిపబ్లిక్ డే వేడుకల పరేడ్‌లో అందరూ మహిళలే ఉన్న పటాలం పాల్గొంది. ఈ తొలి ఆల్–విమెన్ కాంటింజెంట్‌కు కంటి వైద్యురాలు, మేజర్ శ్రిష్ఠి ఖుల్లర్ నేతృత్వం వహించనున్నారు.
- సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బీవీ, నటులు మిథున్ చక్రవర్తి, విజయకాంత్, చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని పద్మ భూషణ్ వరించింది.
- 'ప్రధాన మంత్రి సూర్యోదయ యోజన'ను ప్రారంభిస్తున్నట్టు ప్రధాని మోదీ తెలిపారు. కోటి ఇళ్లపైన రూఫ్‌టాప్ సోలార్‌ను అమర్చాలనేది దీని లక్ష్యం.
- ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్ము కశ్మీర్‌లో శాంతి, భద్రతల విషయంలో నూతన శకం ఆరంభమైందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
- అస్సాం లోని కాజిరంగా నేషనల్ పార్క్ లో అరుదైన గోల్డెన్ టైగర్ (బంగారు వర్ణపు పులి) కనిపించింది.
- భారత రిపబ్లిక్ డే వేడుకలలో కర్తవ్యపథ్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో ఈ బగ్గీని వినియోగించారు.
- భారత ప్రజాస్వామ్యం ఎంతో పురాతనమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అందుకే భారత్‌ను ప్రజాస్వామ్యానికి తల్లి అని అంటారని పేర్కొన్నా
- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జ్ఞానవాపి మసీదులో పురాతన హిందూ దేవాలయం స్థానంలోనే జ్ఞానవాపి మసీదును నిర్మించారని భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) తేల్చింది.
- మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ల ఉద్యమ డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలపటంతో ఉద్యమకారుడు మనోజ్ జరాంగే నిరసన దీక్షను విరమించారు.
- భార్యాభర్తలైన ఇద్దరు ఆర్మీ ఆఫీసర్లు మేజర్ జెర్రీ బ్లెయిజ్, కెప్టెన్ సుప్రీత కర్తవ్య పథ్ వద్ద నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌లో పాల్గొన్నారు. ఇలా భార్యాభర్తలిద్దరూ రిపబ్లిక్ డే వేడుకల పరేడ్‌లో పాల్గొనడం ఇండియన్ ఆర్మీలో ఇదే తొలిసారి.
- పంజాబ్ గవర్నర్, ఛండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ బన్వరిలాల్ పురోహిత్ రాజీనామా చేశారు.
- ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. గత పదేండ్లలో దేశంలో దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోగమిస్తుందని అన్నారు.
- మనీ లాండరింగ్ కేసులో జార్కండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేయడంతో ఆయన రాజీనామా చేశారు. జేఎంఎం ఉపాధ్యక్షుడు చంపాయ్ సోరెన్ జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.




# దేశానికి కాంగ్రెస్ పాలన ఎంతో అవసరం

## మీడియాతో మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా మోహన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత దేశానికి కాంగ్రెస్ పాలన ఎంతో అవసరమని, అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీలు ఒకటైతేనే రాజ్యాధికారాన్ని సాధించుకోగలమని మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా మోహన్ అన్నారు. గురువారం నగరంలోని ఎంసీఏ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు భారతదేశంలో అంటరానితనం ఎక్కువగా ఉండేదని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం చలవుతో కాంగ్రెస్ పార్టీ నెహ్రూ, మహాత్మా గాంధీ కృషితో కొంత మేరకు తగ్గినప్పటికీ భారతదేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మరలా అంటరానితనం పెరిగి పోతుందని వివక్షతకు గురవుతున్నారని అన్నారు. భారతదేశానికి 1947వ సంవత్సరంలో స్వాతంత్ర్యం సిద్ధిస్తే అయోధ్యలో రామాలయం కట్టిన తర్వాతనే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని ఆర్ఎస్ఎస్ నేత మోహన్ భగవత్ బహిరంగ ప్రకటన చేస్తే దానిపై సుప్రీంకోర్టు కూడా విచారణ జరగకపోవటం బాధాకరమని అన్నారు. భారతదేశానికి ఒక ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయని, దానికి అనుగుణంగా ఉండవలసి పరిస్థితులు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, పాలడుగు విజయేంద్ర బహుజన్, విజయ్, ఎం, ప్రసన్నకుమార్‌లు పాల్గొన్నారు.

# గొలగలమూడి శ్రీ వెంకయ్య స్వామి సూక్తులు స్ఫూర్తిదాయకం : పొన్నూరు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టయ్య అన్న సూక్తి గొలగలమూడి శ్రీ వెంకయ్య స్వామి ప్రబోధించేవారని ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. సంతపేటలోని గొలగమూడి వెంకయ్య స్వామి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో పొన్నూరు వెంకట శ్రీనివాసులు మాట్లాడుతూ సమస్త వేదసారాన్ని శ్రీకృష్ణ స్వరూపమైన వేదవ్యాసుడు పరులకు సేవ చేయటమే పుణ్యమే అని, పరులను పీడించటమే పాపమని చెప్పారన్నారు. పాప పుణ్యాలు మనం చేసే కార్యక్రమాల మీద ఆధారపడి ఉంటాయని తెలిపారు. తన ఆధ్యాత్మిక ఉపన్యాసాల ద్వారా ప్రజల్లో మూఢత్వాన్ని తొలగించి హేతుబద్ధమైన భగవత్ ఆరాధన దిశగా ఆధ్యాత్మిక ఉపన్యాసాలు నిర్వహిస్తున్న పొన్నూరు వెంకట శ్రీనివాసులును ఆలయ నిర్వాహకులు ఆవుల బ్రహ్మయ్య భక్త బృందం సత్కరించారు. అర్చక స్వామి సూరపురాజు రాముశర్మను ఈ సందర్భంగా సత్కరించారు. గొలగమూడి వెంకయ్యస్వామి వారికి హారతులు ఇచ్చి పూజా కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఆవుల బ్రహ్మయ్య, భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.






# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో పలు కార్యక్రమాలలో గురువారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు నియోజకవర్గ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు. ముందుగా ఒంగోలు నగరంలోని క్విస్ కాలేజ్ రోడ్డులో 12వ మ్యాన్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలొన్నారు. అలాగే ఒంగోలు నగరంలోని సంతపేట డిఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్ నందు ఆర్ఎస్ఆర్ క్రికెట్ కమిటీ వారు సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలు విజేతలకు బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమంలో పాలొన్నారు. అనంతరం ఒంగోలు నగరంలోని 24వ డివిజన్ కొత్త మార్కెట్‌లో ఏర్పాటుచేసిన మారుతి కల్చరల్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జిల్లా రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

## 'బంగారు బాల్యం'పై సమీక్షలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ప్రకాశం భవనంలో జిల్లా రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం బంగారు బాల్యం కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతీ డిపార్ట్‌మెంట్ నుండి ఒకరిని ఈ డిఆర్సీలో డిపిటేషన్‌గా ఉంచి జిల్లాలోని బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని తిరిగి స్కూల్స్‌లో గాని వారి వయస్సును బట్టి స్కిల్ డెవలప్‌మెంట్‌లో చేర్చి వారిని సమాజంలో భాగస్వాములుగా మంచి గుర్తింపు పొందేలా వారి కుటుంబాలు ఉన్నతంగా ఉండేలా చేయాలని ఆదేశించారు. ఈ డిఆర్సీలోకి ఉద్యోగులకు శిక్షణ ఏర్పాటు చేసి ఏ డిపార్ట్‌మెంట్ వారు ఏ కార్యక్రమాలు చేయాలో వారికి చెప్పి జిల్లాలోని బాల కార్మికులు, బాల్య వివాహలు బాలలపై ఎటువంటి అఘయిత్యాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని అందుకు



జిల్లా అధికారులు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖాధికారిణి సుజన్, జెడ్పీ సిఈవో చిరంజీవి, డిఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, డిసిపివో పి. దినేష్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, ఎస్ఏఆర్‌డిఎస్ ఎన్జీవో సునీల్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాజీ ఏఎంసీ చైర్మన్ రామలింగయ్య సంస్మరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కందుల



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : పొదిలి మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య స్మరణ కార్యక్రమం స్వగ్రామమైన చినమ గుండంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, పలువురు నాయకులు హాజరై ఆయన ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, కాటూరి పెద్దబాబు, మండల మాజీ టిడిపి కన్వీనర్ తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, నాయకులు ఏదుబాటి వెంకటనారాయణ చౌదరి, సిహెచ్ చెన్నకేశవులు, గుత్త శ్రీను, మాజీ సర్పంచ్ ఈర్ల బాల వెంకటేశ్వర్లు, తిరుపతయ్య పలురు నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

## రోడ్డు భద్రత మాసోత్సవాల సభలో సిఐ

పొదిలి, మేజర్‌న్యూస్: ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని, ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని సిఐ టి.వెంకటేశ్వర్లు అన్నారు గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో జరిగిన రోడ్డు భద్రత మాసోత్సవాల సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆఫీసులో ప్రయాణము సురక్షితమైన విషయాన్ని ప్రయాణికులు గుర్తుంచుకోవాలని కోరారు. ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు చేర్పించాల్సిన బాధ్యత ఆర్టీసీ డ్రైవర్ల పై ఉందన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శంకరరావు, ఎస్సై వి.వేమన, ఎం.ఎఫ్ నాగరాజు,ఆర్టీసీ సిఐ ధనలక్ష్మి, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉలిచిలో ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో ఉలిచి అభ్యుదయ సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిశాయి. మండలస్థాయి వాలీబాల్, ముగ్గల పోటీలు, టగ్ ఆఫ్ వార్, స్లో సైక్లింగ్, లెమన్ స్పూన్, నృత్య ప్రదర్శన పోటీల్లో గెలుపొందిన విజేతలకు అభ్యుదయ సేవా సమితి ప్రతినిధులు గార్లపాటి రామారావు, చుంచు నరసింహారావు, గార్లపాటి రామారావు, బోయిడి ఆంజనేయులు, చుంచు నాగేశ్వరరావు, చప్పిడి రవీంద్రబాబు, బొద్దులూరి రామారావు, బొద్దులూరి హనుమంతరావు, చేజర్ల వెంకట్రావు,చుంచు రామకృష్ణ, ఇనగాల చక్రపాణి, ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, మంచు మురళీలు బహుమతులు అందజేశారు. సంక్రాంతి పర్వదినాన ఎందరో సివిల్ సర్వీసెస్ అధికారులను దేశానికి అందజేసిన చదువుల తల్లి చప్పిడి సురేష్ బాబు ధర్మపత్ని బాలలత,ప్రముఖ సినీ దర్శకులు మలినేని గోపిచంద్ ప్రసంగం ఆకట్టుకున్నాయని నిర్వాహకులు తెలిపారు. చివరి రోజు ప్రదర్శించిన పడమటి గాలి నాటక ప్రదర్శన ఆకట్టుకుందని సేవా సమితి ప్రతినిధులు చెప్పారు. ప్రతి సంవత్సరం ఇలాగే గ్రామస్థులంతా ఐక్యంగా ముందుకు వచ్చి సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా స్వచ్ఛ ఉలిచి అనే కార్యక్రమాన్ని రూపొందించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచేలా కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఉలిచి గ్రామంలో ఐక్యంగా మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు.

